

ఆవుపాల కాఫీలా పలచగా, తాటి చెట్టులా పొడుగ్గా ఉండే పెద్దమనిషి మా రూములో అడుగు పెట్టిన వేళా విశేషమేదో—పంచాంగం చూడ్డం రాదు గనక తెలియదు గాని, వీడింతటి సౌక్రాంద్ర లేమా అని మొదట్లో మథనపడి, వ్యథ చెంది, చివరికి ఆప్తులమయాం నేనూ, పాణీ— సత్యంతో.

“ఆంధ్రా యూనివర్సిటీకీ, అబార్షన్కీ ఉండే అనుబంధం దృష్ట్యా ఇక్కడైతే బాధ లేదని, ఊసు పోతుందని ఈ ఊర్ని ఎన్నుకొన్నాం, బ్రదర్స్” అన్నది మా వాడి మొట్టమొదటి డైలాగు.

మారుతీరావుగారి హీరోల్లా చాలా పకడ్బందీగా డైలాగులు మాత్రమే మాటాడ్డం మా వాడి వ్యసనం అని తరవాత మాకు తెలిసింది గాని, ఆ సమయంలో మాత్రం కించిత్తు గాభరా పడడం జరిగింది.

మారుతీరావుగారి సొమ్మేం పోయింది? వారు తమ పాత్రల చేత ఇష్టం వచ్చిన డైలాగులు అనిపిస్తారు. అది నాటకం అని అందరికీ తెలుసు కాబట్టి ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. పైగా వారి సునిశిత వ్యంగ్య విమర్శనా వైభవాన్ని వేనోళ్ళ పొగుడుతారు.

కాని, ఇది జీవితం. గిరీశం పీకల మీదికి, మరో యూనిఫారమ్‌లో అగ్నిహోత్రావుధాన్లంటారు.

వా ళ్ళూరుకోరు.

దేహశుద్ధి కార్యక్రమాన్ని సాంప్రదాయకంగా నిర్వహిస్తారు.

“ఇది మంచికి కాటు” అన్నాడు పాణి.

“ఇవి మనకు గడ్డు రోజులు!” పాణి అన్నాడు.

“వీణ్ణి మనం భరించగలమా?” అని సందేహించాడుకూడా.

ఆరోగ్యంగా బతకడం నా అలవాటు అప్పట్నుంచే పాణి— రాజీగాణ్ణి మన్ను తట్టుకోగలడు గాని, సత్యం లాంటి పెంజెల్లతో మనుగడ సాగించలేక పోవడం సహజం మరి.

ఈ మాటలు సత్యం వినకుండా జాగ్రత్త పడి అన్నాడు పాణి. వింటే


రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మోడువల్ల అవమానం భరించండి లేక...



## ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడి చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమములను క్రీముతో తీసి వేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




**ఎన్ ఫ్రెంచ్** హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి విముక్తికి వాంఛనీయమైన క్రీమ్
రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.

Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.


ఏమనుకుంటాడో అనే బాధ కంటె ఏం అంటాడో అని భయం.

సత్యం లాంటివాళ్ళు ఏమీ అనుకోరు.. మాటిగా, మాటుగా అనేస్తారు.

అందుకని— మా కలిసి ఉండడం స్నేహంగా పరిణమించడానికి ప్రయత్నిస్తున్న రోజుల్లో, ఓ రాత్రి— కిటికీచువ్వల నడుమ నుంచి చారలు చారలుగా పడ్డ తడియు వెన్నెట్లోని కథలను వింగవడానికి ఉవ్విళ్లూరుతుండగా— తలుపు తట్టాడు సత్యం.

కామాలకి ఫుల్‌స్టాప్ పెట్టి (జీవితం అంత గదా!) లేచి వెళ్ళి తలుపు తీశాను.

"గుడ్‌మార్నింగ్, బ్రదర్" అన్నాడు మత్తుగా.

అర్థం చేసుకుని, గురుడు గ్రంథ సాంగుడే కాలక్షేపానికి మరి కొంత లేదు అనుకుని, "ఇంకా తెల్లారలేదు" అన్నాను నవ్వుతూ.

"డోన్ట్ టాక్ రబ్బిష్! ఎవడాక్కి కౌగిలిలో గంట కింటట నాకు తెల్లారింది. తెలిసిందా?" అన్నాడు పక్కమీద వాలుతూ.

"అంటే. . ."

"దేవుడి కంపెనీ దారి తెలియని దౌర్భాగ్యుడా! ఎందుకురా నీ ఎడారి బతుకు? జీవితమంటే ఎడారిమజిలీ కోసం వేసట కాదురా— రాగరసావాహినిలో తేనెమునకలు కావడం!"

"కులగంటూ, అదే నాస్తమని భ్రమిస్తూ, అర్చన చేసుకుంటూ, అదే ఆనంద మనుకుంటూ బతికేస్తుంటావు— అంతేనా?"

"వద్దు నాయనా, వద్దు! నా దారిన నువ్వు, నీ దారిన నేను గోతులు తవ్వుకుంటూ, కుట్రలు అల్లుకుంటూ, గుండెల్లోంచి మాటాడకుండా, ఊపిరితో బతుక్కుండా, కుళ్ళుకి కవచానికి పెట్టని కోటలమై, అన్యాయానికి అధర్మానికి ఆలవాలమై ఆహా— అద్భుతంగా బతుకుదాం. ఒక స్నేహపు పద్మ, ఒక మాధుర్యం వద్దు. ఎల్లెడలా ప్రేమరాహిత్యం—పుణ్యవమునమూ, మన తెన్నుగోళ్ళ వద్దు. థాంక్ గాడ్! నవ్వుతూ ఉంటే నీ వృష్టి ఇలా అఘోరిస్తున్నందుకు తల బాదుకు చావాలి. పశ్చాత్తాపం ఈజ్ నాటివర్."

"ఒకటుమీ దున్నావు— ఏమిటి కథ?"

"కల్పి విజం చేసుకోవడం కార్య సారత్యం. నాదిదే బతుకు. నాదే రాజ. సాంప్రదాయాలూ, శాస్త్రాల చింతనలూ శోధించిన తెల్లారని ఆలోచనలూ మనిషిని పిరికివాణ్ణి చేస్తాయి."

"ఫిలాసఫీలోకి దిగుతున్నావేమిటి హడావుడి?"

"అంటే అదో ప్రపంచమూ మనిషిలో నిరుమ్మిలా! సృష్టిలో కూడా తేడాలు, రకాలు. చాలు, నాయనా! నీకూ, నీ దేవుడికీ, నీ దేవుడికి రూపాన్నిచ్చిన దేవాలయాలకీ, దేవుడూ తల రాజకీయాలకు అవుటలెట్ అయిన మతాలకీ, మతాచార్యులకీ, కులస్వాములకీ, కుళ్ళుకంపు కొట్టే పెద్దలకీ—అందరికీ తలో పది వేల నమస్కారాలు, దక్షిణలతో సహా. మా సందుల్లోని సందు కొట్టే దేవుళ్ళు చాలు. రోజుకో ఒక గంటయినా మతించి పాముని పిలుస్తారు, ఏర్పాటు చేస్తారు. వీళ్ళు నాకు చాలు. నా క్కావలసింది నా బతుకు. అందులో ఆరో, పావో, కొంత సుఖం. కలకాలం గుర్తుంటే కమ్మదనం. అంతేకాని, ఏకటిగదీ, తాతల నాటి వచ్చిన రాసిక్యతకు అనవాలైన సందిరిపుంచమూ, కుస్తీలూ, యుద్ధాలూ, వెగటూ, వేదనా, ఏడుపులూ, పెడబొబ్బలూ, దొరకని శాంతి, దొరికే నిముగూ—అది బతుకూ కాదు, భాగ్యమూ కాదు."

"ఈ అర్ధరాత్రి వేళ, ఈ మేడమీది గదిలో, అరిగిపోయిన నిషాతో నువ్వూ,

## గోవిందు నరసింహారావు

కరిగిపోయిన కలలతో నేనూ-వాతావరణం మా సందుగానే ఉంది గాని బ్రదరూ, ఎందుకీ వృథాయాసం? పడుకుందామా?"

"అంతకంటేనా?"

ఆ మర్నాడు ప్రొద్దున్న నా ద్వారా ఈ కథ విని, అప్ప అనుకుని, "అవునురా! ఏమిటి దారి?" అన్నాడు సాని.

"ఎవరికి?"

"మనుషులకి."

"మంచిదే. మాసపేసే కదా మాధవ సేవ: దారులు కనిపెట్టు" అన్నావ్వను.

"నీ ఉద్దేశం. . ."

"చిర నేత పూర్త్యయ్యాక అయ్యో, రంగు కుదర లేదనుకుంటే ప్రయోజనం లేదన్నీ. చిర చిరిగేదాకా ఆడంతేః ఊపుకుపోతే మనమే చింపేసుకోవాలి."

"అంటే. . ."

"తిన్నగా ఆలోచించు, వంకరగా మాటాడు అన్నది ఈ నాటి వేదం. నౌర్యాముక్."

"పేటమీదికి తేకుమా!"

"పిలాగే నేనూ గాంధీ పుట్టిన దేశంలోనే పుట్టాము."

"అలాగన్నావు—బాగుంది."

"అంతకంటె కూడా గుడ్డ రోటి దేశంలో పుట్టి ఉంటే బాగుండేది కాదా?"

"అలాటి మాట అనకు. ఇది కర్మ భూమి."

"కబుర్లకా?"

"తప్పు. అయినా, నీది ఫిలాసఫీ ఆఫ్ లైఫ్ ఏమిటంటావు?"

"అదో వైడ్ నెట్. ఒకటి మాత్రం యథార్థం. మనం ఆలోచనలతో బతుకుతాం. వాడు ఆనందం కోసం బతుకుతాడు. ఎవడి బతుకు వాడికి బాగుంటుంది. ఎందుకంటే, లేకపోతే వాడలా బతకలేడు కాబట్టి. సరా?"

యూనివర్సిటీ పెద్దలు చెప్పరుగదా! వినట్లు! వినకుండా రామారావు భావనదానికి వెళ్లాను. పాపం! అంత బరువున్న తలనొప్పితో తిరిగొచ్చి, మెస్‌లో కాకరకాయతో కుప్పె పట్టు పట్టి, రూముకి వచ్చాను.

రూము నిశ్శబ్దంగా ఉంది.

తలుపు తోశాను.

కిటికీ దగ్గర కుర్చీలో కూర్చుని సిగరెట్ కాలుస్తూ, ఆకాశం కేసి కాబోలు చూస్తున్నాడు సత్యం.

నవ్వడానికి ఇటు చూశాడు.

"తర్వాత్తట్టకు, గురూ! చిన్న ప్రోగ్రాముంది. ఎవరైనా ఫ్రెండు రూములో పడుకో." చాలా నెమ్మదిగా చెప్పాడు.

"పాపరా?"

'మగాళ్ళం: ఓ ముగ్గురం. సాయం పడతావా?"

"అలవాటులేదుగాని, ఏమిటదంతా?"

"భయం లేదు, బిడ్డా! మా ఆరోగ్యంకి సేమ పామా. ఇది పార్టీలు. అందరం బుద్ధిమంతులం అని పెద్దలతు అంటే, మరి వెళతావా?"

"వచ్చేస్తుంటే పాణి కలిశాడు.

"కొంప మునిగి పోయిందిరా!" అన్నాడు భయం, బాధ, వేదన, జాలి, సానుభూతి ధ్వనించే గొంతుతో.

"వాలుగు బుడ్ల బ్రాందీకి! నువ్వు గలరు గాని పడకట" అని తోసేశాను.

తెల్లారింది.

తలుపు తీసి, మమ్మల్ని చూసి, 'గుడ్‌నైట్' చెప్పి పడుకున్నాడు సత్యం.

మధ్యాహ్నం భోజనాలయాక ఆదివారపు చప్టకు మొదటి మాటలా — "మన్ను జాన్ గాడితో తిరగడం బాగుండలేదు, సత్యం" అన్నాడు పాణి.

"రాత్రల్లా దీని గురించే ఆలోచించావా? నీ టిక్కి దండం, నాయనా!" అన్నాడు సత్యం.

"అది కాదు, సత్యం, రాత్రి మరీ బొత్తిగా నాటుసారా తాగారటగా?"

"బ్రాందీ తప్పించి సారా తాగకూడదని వేదాలు గాని ఘోషిస్తున్నా యేమిటి? ఓపికున్నవాడు బ్రాందీ, తక్కువైనవాడు సారా, లేనివాడు గంజే తాగుతారు. అదో ఇమ్యానా!"

"మరీ ఇంత బరితెగించి ఎలా బతగ్గలుగుతున్నావు, తండ్రీ!"

"చింతించకు, బిడ్డా! టైము వేస్ట్. నీకు సరిపోయే ఆనందాన్ని సంపాదించుకునేందుకే నీకు టైము చాలదు కదా! ఇతరుల బతుకుల బాగోగుల గురించిన చింత నీ కెందుకు చెప్పు?"

"ఆ మాటే నేమా చెప్పాను పాణితో— నివడే! మరీ గాంధీ అయిపోతున్నావేమయ్య."

"గాంధీలాగే చావగలవు. ఎందుకొచ్చిన బెడద? నీ దారి నువ్వు దిద్దుకో."

"కాని, మనం రూమ్మేటులంరా!"

"అయితే? అందరం ఒక్కలాగే ఉండాలంటావా? చచ్చాం పో! మనందరం భారతీయులమే! అయితే, మనలో రాజకీయ నాయకు లనబడే ప్రత్యేకమైన జాతికి చెందిన రాస్కెల్సున్నారు. దొంగలూ, దోపిడీగాళ్ళూ, మేధావులూ, మహానుభావులూ, మామూలుగా బతకాలనుకునే నా లాటి వాళ్ళూ, నీ లాటి మహాత్మా గాంధీలూ — అందరూ ఉండరా? ఉండాలిరా!"

జాన్‌గాడి చెల్లెలు గ్రేసీ బాగుంటుంది.

ఆ మాటే నే నంటే— "ఆడదన్నాక కొంచెం వయసొచ్చాక బాగుండని ఆడదాన్ని మాపించు" అన్నాడు సారథి.

ఓపిక లేక వాదించడం మానేశాను.

ఈ గ్రేసీని సత్యం ప్రేమిస్తున్నాడని విని, నిజమా అనుకుని, ఏమిట్రా సంగతి అని కదిపితే—

"ఓ కవిపించని దేవుడా! ఈ సృష్టికి మొగుడా! ఎంత బాగుందో విను" అని నవ్వేసి, "ఈ వేళన్నావు గాని, ఇంకెప్పుడూ విశ్వనాథవారిలా చిన్న భాషం చెప్పడానికి పెద్ద పెద్ద సమాసాలు ఎంచుకు. నాకు గాభరాగా ఉంటుంది. ఈ కవులందర్నీ వేమన దగ్గరికి ట్రెయినింగుకి పంపించాలిలా ఉంది. ఒరే! నేను స్త్రీని కాకుండా అనుభవాన్ని, అదిచ్చే ఆనందాన్ని ప్రేమిస్తాను. ఆ అనుభవానికి ఆలంబనమయే ఏ వస్తువునీ నేను ప్రేమించను— ఆ అవసరం లేదు గనుక. ఆడదానిలో లేదు— అది ఇచ్చే అనుభవంలో ఉంది శాశ్వతత్వం నిజం. నాకు ఆడది దొరుకుతుంది. ఆ అనుభవం మాత్రం దొరకదు. ఎందుకంటే, మా కది అక్కర్లేదు కాబట్టి. నాకు ఒక పుస్తక మెంతో, ఒక పువ్వెంతో ఒక స్త్రీకూడా అంతే."

"అంటే, స్త్రీ అంత చులకనా నీ దృష్టిలో?" పాణి అడిగాడు.

"అన లా హెచ్చు తగ్గుల ఆలోచన నీ కెందుకు రావాలి? ఒక కమ్మని అనుభవం పాటి చెయ్యదు నీ ఆడది— తెలుసా? నీకు అర్థం కాదులే— నాకు తెలుసు. నిన్న రాత్రి తాగాం. బ్రాందీమీద అభిమానం కొద్దా? కాదు. ఒక కమ్మని అనుభవం కోసం. బ్రాందీ తాగు, సారా తాగు— ఆ అనుభవం దొరకదా? తాగిన పదార్థంలో లేదు, తాగిన వాడిలో ఉంది. అంతెందుకు? ఒక గ్లాసుడు నువ్వు తాగు— పిచ్చిగంతులు వేస్తావు. నేనో? ఒక కమ్మని కల గంటాను. తేడా లేదూ?"

"అయితే, అనుభూతే ప్రధానం గాని, దాన్నిచ్చే వస్తువు కాదంటావు?" అన్నా న్నే మండలేక.

"అవును."

"అయితే, ఆ కమ్మని అనుభవాల కోసం ఆడవాళ్ళని మార్చుకోవచ్చు నన్న మాటేనా?"


"అవును. తోటలో తుమ్మెద ఒకే పువ్వుమీద వాలదు."

"సిమిలీలు పట్టు గానీ, అంతా నీ లాటి వాళ్ళే అయితే ఈ సమాజం ఏమయిపోవాలి?"

"అంతా నా లాటి వాళ్ళమే ఉండమని మొందే చెప్పాను. అయినా, సంఘాన్ని గురించిన చింత నీ కనవసరం. నీ దారి నువ్వు దిద్దుకో. నిన్ను కాదన్న సంఘం మరొక్కడో లేదు."

"దాన్ని స్వార్థం అనవా?"





ఎంత ఎత్తో!
ఫోటో—టి. ఎస్. సుబ్రహ్మణ్యం (విజ్యాం)

"నిర్విచారంగా. ఈ ఇల్లు నాది, ఈ ఉద్యోగం నాది, ఈ కీర్తి నాది, ఈ ఆడది నాది అనే స్వార్థం నీకు లేదా?"

"కాని అక్కడ సామాజిక దృష్టికూడా ఉంది. కొన్ని విలువలూ, మరి కొన్ని ఆశయాలూ ఉన్నాయి. నిబంధన లున్నాయి, రాజీమార్గా లున్నాయి."

"నిజమే! ప్రపంచముంది. దానిలోని కుళ్ళునే చూసి, కుళ్ళునే వాంఛించే మనుషు లున్నారు. వాళ్ళ కంపు కొట్టే కోరికలు తీర్చుకోవడానికి మాత్రమే నియోగించబడే సంఘ ముంది. నాకు అక్కర్లేని నీతి నువ్వు పాటించాలనే నియమముంది. నువ్వు చెప్పిన పని చేయని వాళ్ళను హింస చేసే ఆచార ముంది. తప్పులు చేస్తూ, తూబ్రద్రీ అనుకుంటూ మళ్ళా తప్పులు చేసే అలవాటుంది. ముందుకి అవసరం లేని మడిని పాటించేందుకు ఆడదుంది. దాని నోట్లో నీతి అనే కళ్ళెం, దాని మొహం మీద పాతివ్రత్యం అనే ముసుగు ఉన్నాయి. అనుభవం అంటే తెలియని దౌర్భాగ్యుల విలువల బందిఖానాలో నిత్యం పరిభ్రమించే హృదయ ముంది."

"అయితే, నువ్వనే దేమి టంటావ్?" ఇంక్విజిటివ్‌గా అడిగాడు పాణి.

"ఎవడికి నచ్చినట్టు వాడు బతకండిరా అని. నీ ఇల్లే చిన్నదైనప్పుడు అతిథు లెందుకు, అభ్యాగతు లెందుకు? కష్టా లెందుకు, కన్నీళ్ళెందుకు? నీ మానాన నువ్వు బతుక్కు. ఒకడి కోసం బతకవద్దు. ఒకడిలా బతకవద్దు."

"నీ లాంటి వాళ్ళవల్ల చెడేదెవరో తెలుసా? ఆడది." పాణి అన్నాడు.

పాణి గాంధియన్. అతను పొరపాటున కూడా కాంగ్రెసు వాడు మాత్రం కాడు. అంత పాపం చేయగల సత్తా, తెగువా అతనికి లేవు. ఆడవాళ్ళు పూజించ బడని దేశానికి మోక్షం లేదనే సిద్ధాంతం పట్ల అతనికి బోలెడంత నమ్మకం ఉంది.

"థాంక్యూ ఫర్ ది కాంప్లిమెంట్! ఆలస్యంగానే అయినా, సత్యాన్ని గుర్తించ గల శక్తి నీకు లేదని బుజువు చేసు కున్నావు! ఆడదంటే ఏమిటో నీ కేమీ తెలియదని నిరూపించుకున్నావు. ఇల్యూజన్సులో బతకడం అలవాటయిపోయిన ఈ మహాళ్ళన్ని ఏ దేవుడూ సరిదిద్ద లేడు. ఒరే నాయనా, పాణీ! శ్రీపాద చిత్రాంగి, గురజాడ మధురవాణి, బుచ్చి బాబు అమృతం—వీళ్ళూ ఆడవాళ్ళంటే—తెలిసిందా? నీ తెలిసిపోయిన పురాణాల సావిత్రులూ, అనసూయలూ కారు. వాళ్ళు మగవాడి బానిస బుద్ధికి ప్రతీకలు—తెలిసిందా? ఆడదాని ముందు నువ్వో వెధవ్వి. అసలైన ఆడది నీకు తెలియ కుండా నిన్ను ఆడించగలదు."

"అయితే, విశాఖపట్నం సందుల్లో, దేవుడి కంపెనీల్లో దొరికే ముండలందరూ మధురవాణులేనా?"

"అనుభవాన్ని సెక్సుతో ఈక్వేటు చేయకు. శరీరంలోంచి హృదయం లోకి అనువదించబడే అణుఅణువులో అపురూపమైన సంతృప్తిని కలిగించేదే అనుభవం. 'కన్యాశుల్కం' చదివావా? ఆమె మంచి పొందే అనుభవం—సెక్స్ ప్రసక్తి పద్దు గిరీశం గాళ్ళకి, రామప్పంతులుగాళ్ళకి ఆ యావ ఉండాలి—ఒక్క చిరునవ్వులో చిందే రసికత, తద్వారా గుండెని గాలం వేసి లాగేసి తన పాదాల ముందు పడేసు కుంటే ఆ అనుభవానికి దాస్యం చెయ్యాలనిపించదూ! సౌజన్యారావు పంతులుకే మతి పోయి మనసు నిండి పోతున్నట్లయిందే— అదిరా— ఆ అను భూతిని నీలో కలిగించేది ఆడది. మధుర వాణి ఆమెరా!"

ఉద్రేకంగా, ఉల్లాసంగా పాడంటున్న మాటల్లో ఏం శక్తి ఉందో గాని— ఏకీభవించలేకపోయినా, ఎదిరించలేని స్థితిలో పడేస్తున్నాయి నన్ను. వాడు నమ్మినదాన్ని వాడు చెబుతున్నాడు. ఇదో కొత్త థీరీ—మనకు నచ్చినా, నచ్చక పోయినా విందాం అనిపిస్తుంది.

"పోనీ, వాళ్ళైనా మీ గుడిసెల ప్రేయసులు?"

"మనిషిని, మానసిక పరిస్థితుల్ని ద్వేషించా లన్నీ! అది సంస్కారం. అందరూ ఆడవాళ్ళు కారు. చాలామంది ముసుగు మనుషులు. వాళ్ళ నోదిలేయ్. వాళ్ళలో చాలామంది చచ్చిపోయిన సీతలు, సావిత్రులు. మిగిలిన ఆరో, ఒకరో— వాళ్ళూ మధురవాణికీ, చిత్రాంగికీ, అమృతానికీ వారసులు. వాళ్ళు ఆడవాళ్ళు!"

"అయితే, ఈ ఆరా, ఒకటే కోసం ఈ వేట, వేసట. . ."

"తరవాత దొరికే అనుభవం, ఆనందం..."

"అవ లాంటి వాళ్ళు దొరుకుతారా అని?" ఆగాను.

"నీ కెప్పుడూ దొరకరు. నాకు ఎప్పటికైనా దొరుకుతారు. నీ క్కావలసింది ఆడది. నా క్కావలసింది ఆమె ద్వారా దొరికే అమూల్యమైన అనుభవం. అందుకు నువ్వు ఆడదాన్ని ఒక మాంసపు ముద్దలా చూస్తే, నేను అనుభవాలకు ఆలంబనంగా చూస్తాను."

"చాలా విచిత్రంగా ఉందిరోరే, సత్యం! ఆడది అవసరం లేదు. ఆమె ఇచ్చే అనుభవం కావాలి. ఎలా ఊహించమ? సాధ్యమా?"

"ఎందుకా వృథా యావం? నాకు గేదె అన్నా, పాలన్నా అసహ్యం. పరమాన్నం అంటే ఇష్టం. ఇదీ అంతే!"

"బాగుంది. మరయితే నువ్వు అనుభ వించి వదిలేసిన ఆడదేం కావాలి?"

"ఆ ప్రసక్తెందుకు? అ దామె ఇష్టం."

"ఆమెకూడా నీ లానే ఈ అనుభవాల యాత్ర జరుపుకోవాలంటావు!"

"చెప్పానుగా! అ దామె ఇష్టం. లేదూ ఆ ఒక్క అనుభవంతోటే తృప్తిపడి సెటిలయి పోతుంది."

"వాట్ వాట్! అది సాధ్యమా!" ఆశ్చర్యంగా అడిగాను.

నా కంతా అయోమయంగా, అస్తవ్యస్తంగా, అగమ్యగోచరంగా ఉంది.

ఎప్పుడైనా కొత్త సిద్ధాంతాలకు బలహీనులే బలి అయిపోతుంటారు. శాస్త్రవేత్తలు కప్పల మీదా, ఎలకల మీదా ప్రయోగాలు జరుపుతారు. ఇలాటి మగవాళ్ళ తీరికలకు బలి అయే దెప్పుడైనా వీళ్ళకి దొరికిన ఆడవాళ్ళే అవుతారు.

"ఎందుక్కాడు? ఆ అనుభవం కోసమే కదరా ఈ వేట? అది దొరికిందా ఫుల్ స్టాప్. మైనాల్నీ, ముద్దుల్నీ చిడపురుగుల్లా చూడకు. మధురానుభవా ల్నిచ్చే అమరమూర్తులుగా చూడు. అందర్నుంచీ దాన్ని పొందలేక పోవచ్చు. అది సాధ్యం కాదు. అయినా అన్వేషించాలి. అదే తపస్సు. తపఃపరమావధి. అమరానుభవ పార సంగ్రహణం. అదృష్టం ఉందా అది దొరుకుతుంది. మధురవాణేం చేసింది— సౌజన్యారావుపంతులు దగ్గరికి వెళ్ళొచ్చాక? అంతే! అమృతం తాగాక ఇంకా ఈ బ్రాందీ లెందుకు?"

"అమృతం తాగిన దేవతలూ రోజూ సుర తాగుతారని చదువుతున్నాం. మరి దాని సంగతేమిటి?"

"నాటుసారా రుచి మాత్రమే తెలిసిన వాళ్ళ ఊహ అలానే ఉంటాయి. వాళ్ళ దేవతలు మరెలా ఉంటారు?"

"అయితే, ఆ అమూల్యమైన మాధుర్యాల వెలనైన ఆ అనుభవం దొరుకుతుందనే ఆశ ఉందా నీకు?"

"తప్పకుండా! ఆనందం నా లక్ష్యం. సాధనం నా మార్గం."

"నీ తపస్సు ఫలించుగాక!"

తరవాత మే మెన్నడూ చర్చించుకో లేదు. సొంతవ కుటుంబ మనస్తత్వాల్ని వర్షల్లోకి ఈడిచి రసాభాస చేసుకోవడం తెలివితక్కువతనం. ప్రతి మనిషికీ కొన్ని పనులుంటాయి. కొన్ని పద్ధతులూ ఉంటాయి. ఉండాలి. ఆ మనిషి అలానే చేస్తే బాగుంటుంది.

సూర్యుడు పశ్చిమాన ఉదయించ కూడదు.

సముద్రం నీరు తియ్యగా మారనూ కూడదు.

మనకు అర్థం కానివన్నీ తప్పులు కాదు. మనకు, నచ్చనివి మంచివి కాకపోవు.

ఎవడి మనస్సు వాడికి కొలబద్ద. ఎవడి అనుభూతే వాడికి ప్రధానం.

పువ్వులోంచి తేనె తాగే తుమ్మెదది ఒక అనుభవం. చెట్లమీదే పూల అందాల్ని చూసి తల ఊచే సౌందర్యోపాసకుడిది ఒక అనుభవం. ఆ పూలతో జడ అల్లుకుని కులికే జవరాలి దొక అనుభవం. ఆ పూలతో అత్తరు వండించి ఒంటికి పూసుకునే రసికుడి దొక అనుభవం. ఆ పూలు చల్లిన పక్క మీద ప్రేయసితో భోగించే నరుడి దొక అనుభవం.

ఇక్కడా అంతే అనుకుని నేను సరిపుచ్చుకున్నాను. మా సిద్ధాంతాలకి సంబంధించిన విభేదాలు మా మధ్య పెరిగే స్నేహానికి అవరోధాలు కాలేదు. అడ్డుగోడలూ కాలేదు.

చదువైపోయింది. వున్న క్లాసు పుచ్చేసుకుని వాడు వెళ్ళిపోయాడు. డిగ్రీ తప్పించి అన్నీ తీసుకుని నేను వచ్చేశాను.

ఈ మారుమూల ఊళ్ళో మాస్టారుగా నేనూ, బాగా దూరంగా మంచి ఉద్యోగంలో వాడూ— ఒకటీ అరా ఉత్తరాలూ, సరిపుచ్చుకోవడాలూ బతుగ్గా పరిణమిస్తోంది.

అనంతరావు తెచ్చి ఇచ్చిన టెలిగ్రామ్ బోలెడు విషాదాన్ని మోసుకొచ్చింది.

వాడు వెళ్ళిపోయాడు— శాశ్వతంగా మా నుంచి సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. వాడి కోసం ఏ పల్లకి వచ్చిందో! అదృష్టవంతుడు.

హెడ్మాస్టర్ని బతిమాలుకొని సెలవు తీసుకుని, అప్పు చేసుకుని హైదరాబాదు పరుగెత్తాను.

హిమాయత్‌నగర్‌లో ఒక స్త్రీ తలుపు తీసింది.

"రండి, రావుగారూ!"

ఎలా సానుభూతి చూపించాలో తెలియని దౌర్భాగ్యపు స్థితిలో అఘోరిస్తున్న నన్ను— "ఏమండీ! ఈ కాఫీ తీసుకోండి. ఈ ఉత్తరం చదవండి" అంది.

"ఒరే!

ఈ గడ్డిపువ్వులో గులాబీ దొరికింది. కాని, ముళ్ళు గుచ్చుకున్నాయి. అరుదైన ఆడది దొరికేసరికి జీవితం అలిసిపోయింది. అందుకే ఈ మధురమూర్తి లోకి పారిపోతున్నాను.

మరిచిపో.

అమృతం దొరికింది. మరి జీవితం నాటుసారాయే కదా!

—సత్యం."

[illegible]కు చచ్చిపోయాడని ఎవల్నో ఎందు[illegible]?

అరుదైన మాధుర్యం ఎంతగా ఆకర్షిస్తుందో, అంతగానూ విషాలో ఎక్కిస్తుంది.

ఏ నషా అయినా చావుతో మేల్కొంటుంది.

[illegible] ఎప్పుడు సెటిలయాడు.

అందుకే వాణ్ణి మరిచిపోవాలి. ★



ఏకాగ్రత

ఫొటో - ఎస్ [illegible]